# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 77 ప్రకాశం, మంగళవారం 16- 12 - 2025 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349




క్రైమ్ కౌంటర్ న్యూస్.... ప్రకాశం జిల్లా.... మార్కాపురం కంభం రోడ్డు శివాజీ నగర్ నాలుగో లైన్ ఎదురుగా ఉన్న ఆ వీధిలోకి వెళ్లాలన్న ప్రజలు ట్రాఫిక్ ప్రాబ్లంతో ఎప్పుడు ఏమైతదో భయభ్రాంతులతో ఆ వీధిలో నివాసం ఉండేవాళ్లు రోడ్డు దాటి వెళ్లాలన్న పెద్ద చెత్తకుప్పలు అడ్డుగా ఉండడం వలన ఎప్పుడు ఏమైనా జరగవచ్చని గుసగుసలు వినిపిస్తున్నాయి మరియు ఆ చెత్త అలా ఉండడం వలన ఆ వీధి లోపలికి పురుగులు దోమలు విష కీటకాలు విపరీతంగా బెంబేలెత్తుతున్నాయి మున్సిపాలిటీ అధికారులు స్పందించి బ్లీచింగ్ పౌడర్ మరియు దోమల పిచికారి చేయాలని కోరుతున్నారు...

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి.

క్రైమ్ కౌంటర్ ప్రతినిధి ఉలవపాడు మండల కేంద్రమైన ఉలవపాడు లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉలవపాడు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు. బాపనపల్లి సుబ్రహ్మణ్యం. మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణాలు అర్పించారని, వారి త్యాగం సదా స్మరించుకోవాలని తెలియజేశారు. ఆనాడు మద్రాసు రాష్ట్రం నుంచి ఆంధ్ర రాష్ట్రం ముఖ్యంగా తెలుగు మాట్లాడే ప్రజలు ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడటం కోసం ఎంతో కృషి చేసి, ఎన్నో పోరాటాలు చేసి ఈ రాష్ట్రాన్ని సాధించారని, ఆ స్ఫూర్తిని నేటితరం అందుకొని రాష్ట్రాలు అభివృద్ధికి పాటుపడాలని ఆయన మండల ప్రజలను కోరారు.అనంతరం మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి..పొన్నూరి రామాంజనేయులు. మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం ఏర్పటానికి దారి తీసిన చారిత్రాత్మక సంఘటన అన్నిటిని కూడా వివరించారు. శ్రీ పొట్టి శ్రీరాములు. అమరత్వాన్ని గుర్తుంచుకోవాలని, తద్వారా స్ఫూర్తిని పొంది రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి నడుం బిగించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో. మండల ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు. బలసా సురేష్. ఉప కార్యదర్శి దివ్వనం గుప్తా. కోశాధికారి. మేడ అర్జున్. కమిటీ సభ్యులు. తాతా రామచంద్రరావు. బాపనపల్లి పవన్ కుమార్. తాతా సత్యనారాయణ. పచ్చిపులుసు కృష్ణ కనుమర్లపూడి శ్రీనివాసరావు.తదితరులు పాల్గొన్నారు.



# రెండు బైకులు ఢీ యువకుడికి గాయాలు



వలేటివారిపాలెం క్రై%శీ% కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి, ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు మోటార్ సైకిల్ లు ఢీకొన్న సంఘటనలో యువకుడికి గాయాలైన సంఘటన సోమవారం జరిగింది. కందుకూరు మండలం ఓగూరు గ్రామానికి చెందిన కోట మనోజ్ వలేటివారిపాలెంలో జియో సెంటర్ లో ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నారు.. .విధులకు వెళ్తుండగా పోలినేనిపాలెం నుంచి ఉప్పలపాడు బస్టాండ్ సెంటర్ లో మనోజ్ బైక్ కు మరో బైక్ ఆకస్మాత్తుగా వచ్చి ఢీకొంది. మనోజ్ కుడికాలుకు గాయమైంది. వైద్య సేవల నిమిత్తం కందుకూరుకు వైద్యశాలకు తరలించారు.

# ఘనంగా శ్రీ పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి



క్రైం కౌంటర్ ప్రతినిధి టి. నాగ బ్రహ్మం కందుకూరు రూరల్, శ్రీ పొట్టి శ్రీరాములు పూలమాలవేసి నివాళులర్పి శ్రీ పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని వెంకటనారాయణ బజార్ లో ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పూలమాలను వేసి సోమవారంఘనంగా నివాళులర్పించారు. పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కూటమి పార్టీల నేతలు సహా ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు మాట్లాడే వారి కోసం ఒక ప్రత్యేక రాష్ట్రం ఉండాలన్న లక్ష్యంతో, శ్రీ పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహారదీక్ష చేసి తన జీవితాన్ని త్యాగం చేశారని అన్నారు. అప్పట్లో మద్రాస్ రాష్ట్రంలో, తెలుగువారిని అనేక రకాలుగా అవమానించడాన్ని ఆయన తట్టుకోలేకపోయారని చెప్పారు. పొట్టి శ్రీరాములు త్యాగం మనందరిలో స్ఫూర్తి నింపాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఆకాంక్షించారు. పొట్టి శ్రీరాములు ప్రాణం త్యాగం చేసిన రోజును, ఆత్మార్పణ దినంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారని గుర్తు చేశారు. ప్రస్తుత మహోన్నత రాజధాని అమరావతిలో కూడా అతిపెద్ద పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు మురారి శెట్టి వెంకట సుబ్బారావు కొత్తూరు వెంకట సుధాకర్, కాకుమాని ప్రవీణ్, మురారిశెట్టి శ్రీకాంత్, మోదడుగు వెంకటేశ్వర్లు, కొత్త వెంకటేశ్వర్లు, ఇమ్మడిశెట్టి సుబ్బరాయుడు, ఇన్నమూరి నరసింహం, గుర్రం అల్లూరయ్య, చీదెళ్ల వేణు, పబ్బిశెట్టి రాజా, సిరి శివ, వేముల శ్రీనివాసులు అప్పల మధు ఇసుకల మధు ఇస్కాల మురళి, మద్దాలి నాగరాజు, కనకర్లపూడి అవినాష్, పాదర్తి నారాయణ మురారిశెట్టి వెంకటేష్, బిజెపి నాయకులు ఘట్టమనేని హరిబాబు, వరప్రసాద్, పార్టీ నాయకులు రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, పిడికిటి వెంకటేశ్వర్లు, ఉన్నం వీరాస్వామి, ఉప్పుటూరి శ్రీను, బెజవాడ ప్రసాద్, ముచ్చు శ్రీనివాసులు, షేక్ రూబీ, గడ్డం మాలకొండయ్య, ముచ్చు వేణు, భవనాసి వెంకటేశ్వర్లు గుమ్మా శివ, మచ్చ మనోహర్ పట్టణంలోని వార్డు అధ్యక్షులు, ఆర్యవైశ్య నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రూ.5కోట్లతో ఆసుపత్రి అభివృద్ధికి ప్రణాళికలు..

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు




క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని రూ 5కోట్ల తో సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి చేస్తామనిఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. స్థానిక ఏరియా ఆసుపత్రిలో హెచ్ డి ఎస్ సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రి పేదల ఆరోగ్య పరిరక్షణకు ఉద్దేశించిందనే విషయాన్ని వైద్యులు మరువరాదన్నారు. మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందించాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో నియోజకవర్గంలో ఇప్పటికే 850 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులును అంద జేశామని ఆయన పేర్కొన్నారు .శానిటరీ వర్కర్స్ తమ హక్కుల కోసం పోరాటం చేయడంతో పాటు, బాధ్యతలను గుర్తించి పని చేయాలని సూచించారు. ఏరియా ఆసుపత్రిలో నూతన గదుల నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఏహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఇంద్రాణి, ఇన్చార్జి ఆర్ఎంఓ వెంకటరెడ్డి, ఆయా వైద్యులు కళ్యాణ్ , సౌమ్య శ్రీ సౌందర్యవతి, తులసి రామ్ , ధర్మ తేజ, లక్ష్మీ కుమారి,హెచ్ డి ఎస్ సభ్యులు, వివిధ విభాగాల వైద్యులు, వైద్యేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ద్వితీయ భాష ఉర్దూను రాష్ట్ర అధికారిక ప్రభుత్వ చిహ్నం లో చేర్చాలి..... డాక్టర్ షేక్ మహబూబ్ వలి.

క్రైమ్ కౌంటర్ న్యూస్... ప్రకాశం జిల్లా..... ఈరోజు మార్కాపురం పట్టణంలో సబ్ కలెక్టర్ , కి కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి , వినతి పత్రాన్ని అందజేశారు. డాక్టర్ షేక్ మహబూబ్ వలి , మాట్లాడుతూ గతంలో2022 సంవత్సరం లో అధికారంలో ఉన్న వైయస్సార్సీపి రాష్ట్ర అధ్యక్షులు మరియు మాజీ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి , ప్రభుత్వం ఉర్దూ భాషను ఆంధ్రప్రదేశ్ రెండవ అధికారిక భాషగా ప్రకటించారు. తెలంగాణ ప్రభుత్వం కూడా 2017 లో ఉర్దూ భాషను తెలంగాణ రాష్ట్ర రెండో అధికార భాషగా ప్రకటించి వారి రాష్ట్ర చిన్హంలో ఉర్దూ భాషకు గుర్తింపు గౌరవం ప్రసాదించారు.భారతదేశ అధికారిక భాష ఉర్దూ భారత రాజ్యాంగంలో 8వ షెడ్యూల్లో గుర్తించబడిన అధికారిక భాష మరియు ఉత్తరప్రదేశ్, బీహార్, తెలంగాణ మొదలైన రాష్ట్రాల్లో ప్రముఖమైన భాష. కావున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికారిక చిహన్నం లో ఉర్దూ భాష పొందుపరచాలని డాక్టర్ షేక్ మహబూబ్ వలి మీడియా ద్వారా ప్రభుత్వాన్ని కోరడం జరిగినది ఈ కార్యక్రమంలో మార్కాపురం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్ , జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని గారు కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ ఖాసిం షేక్ అబ్దుల్లా . మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు మైనార్టీ సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది....





# ఉపాధ్యాయుల ఆటలపోటీలు

క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు ,డివిజన్ స్థాయి ఉపాధ్యాయుల ఆటల పోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ కె. అనూష , తహసిల్దార్ లావణ్య , కందుకూరు డివిజన్ లోని మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు ఆటలను పోటీలను ప్రారంభించారు. మండల విద్యాశాఖ అధికారులు కే సుబ్బారెడ్డి , ఎం ఎం కే శర్మ పాల్గొన్నారు.

# తర్లుపాడు గరండాల సమీపంలో రైలు ఢీకొని వ్యక్తి మృతి




క్రైమ్ కౌంటర్ న్యూస్... ప్రకాశం జిల్లా.....ఇతని పేరు, కాశయ్య, మతిస్థిమితం మన మార్కాపురం, తర్లుపాడు, పరిసర ప్రాంతాల లో, నడుచుకుంటూ పోతుంటాడు చాలా మంచోడూ, ఇతను ఎక్కడకూ పోయినఅందరు మన కాశయ్యనీ ఆదరిస్తా ఉంటారు.

క్రైమ్ కౌంటర్ న్యూస్.... ప్రకాశం జిల్లా.....దోర్నాల ఫారెస్ట్ చెకపోస్ట్ కూతవేటు దూరంలో, శ్రీశైలం వెళ్తున్న టూరిస్ట్ బస్సు డివైడర్ మధ్యలో దూసుకెళ్ళింది, తప్పిన పెనుప్రమాదం..అదృష్టవశాత్తు ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు... అప్రమత్తమైన దోర్నాల పోలీసులు ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా చర్యలు చేపట్టారు...




# రెండు రోజుల తర్వాత వెలుగులోకి వచ్చిన వ్యక్తి మృతి



క్రైమ్ కౌంటర్ న్యూస్.. ప్రకాశం జిల్లా..... ఒంగోలులోని 60 అడుగుల రోడ్డులో నివాసం ఉంటున్న రాజేష్ బాబు (37) అనే వ్యక్తి మృతి చెందగా, రెండు రోజుల తర్వాత ఈ విషయం వెలుగులోకి వచ్చింది. అతని ఇంటి నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. రాజేష్ బాబు రెండు రోజుల క్రితమే మరణించి ఉండవచ్చని స్థానికులు భావిస్తున్నారు. ఈ ఘటనపై తాలూకా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, పోలీసులు దర్యాప్తు చేపట్టారు......

# జిల్లా కలెక్టర్ ను కలిసిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



క్రైమ్ కౌంటర్ న్యూస్..ప్రకాశం జిల్లా..... ఒంగోలు కలెక్టర్ భవన్ లో సోమవారం జిల్లా కలెక్టర్ శ్రీ రాజాబాబు , ని గిద్దలూరు శాసనసభ్యుల శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి , మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గిద్దలూరు నియోజకవర్గంలోని పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. పశ్చిమ ప్రకాశంలో గిద్దలూరు వెనుకబడిన ప్రాంతం అని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు సహకారం అందించాలని కలెక్టర్ కు విన్నవించారు..

# కోటి సంతకాల కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు...

*సయ్యద్ గౌస్ మోహిద్దీన్...వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి....మార్కాపురం..*

క్రైమ్ కౌంటర్ న్యూస్... ప్రకాశం జిల్లా.... మీ కూటమి ప్రభుత్వం పి పి పి విధానం అంటూ మెడికల్ కాలేజీల ప్రవేటికరణ కు నిరసనగా వైసీపీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు,దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి,ఆదేశాలతో గిద్దలూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే,మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జి అన్నా రాంబాబు ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్క వైసీపీ నాయకులకు,కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు అని వైసీపీ మైనారిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు..ఈ సందర్భంగా వైసీపీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మాట్లాడుతూ ఎన్ని ఆటంకాలు ఎదురైనా అకుంఠితమైన దీక్షతో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అన్న కు,అన్నా రాంబాబులకు , మరియు నియోజకవర్గ ఇన్చార్జ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి సైన్యాధ్యక్షులుగా వారి ఆదేశానుసారం కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను పిపిపి విధానంలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఎడమ కాళీ నొప్పి సమస్యల ఉన్న వారి పోరాట పటిమతో నిరంతరం కోటి సంతకాల కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనడం మాకు స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. జిల్లాలో ఈ కోటి సంతకాల కార్యక్రమం విజయవంతంచేసిన జిల్లా అధ్యక్షులు శివప్రసాద్ రెడ్డి జిల్లాలో వైసిపి శ్రేణుల్లో నూతన ఉత్సాహం నింపారని ఆయన కొనియాడారు. వారి అడుగుజాడల్లో



నడుస్తూ నూతన ఉత్తేజంతో పేదలు, బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ తెలిపారు..

# జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్..

## ప్రజా పరిష్కార వేదికకు డుమ్మా కొడుతున్న అధికారులు




వలేటివారిపాలెం క్రైమ్ కౌంటర్ ప్రతినిధి పోకూరిమాల్యాద్రి,ఆయా శాఖల అధికారులు సకాలంలోహాజరుకావాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్ అవుతున్నాయి. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అధికారులు గైర్హాజ అవుతు న్నారు.ప్రభుత్వ కార్యాలయంల చుట్టూ అర్జీదారులను తిప్పుకోవద్దని, సకాలంలో వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనే ప్రభుత్వ ముఖ్యఉద్దేశ్యము. రెవిన్యూ, ఐసిడిఎస్, ఎంపీడీవో మాత్రమే హాజరయ్యారు. విద్యుత్తు, హౌసింగ్, పిఆర్, ఆర్డబ్ల్యూఎస్, ఆర్టీసీ, వెలుగు, ఉపాధి,పశు, వైద్య, తదితర శాఖల సిబ్బంది జాడ లేదని ప్రజలు అన్నారు..

# అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు



క్రైం కౌంటర్ ప్రతినిధి ఉలవపాడు ,మండల కేంద్రమైన ఉలవపాడు లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉలవపాడు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు. బాపనపల్లి సుబ్రహ్మణ్యం. మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణాలు అర్పించారని, వారి త్యాగం సదా స్మరించుకోవాలని తెలియజేశారు. ఆనాడు మద్రాసు రాష్ట్రం నుంచి ఆంధ్ర రాష్ట్రం ముఖ్యంగా తెలుగు మాట్లాడే ప్రజలు ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడటం కోసం ఎంతో కృషి చేసి, ఎన్నో పోరాటాలు చేసి ఈ రాష్ట్రాన్ని సాధించారని, ఆ స్ఫూర్తిని నేటితరం అందుకొని రాష్ట్రాలు అభివృద్ధికి పాటుపడాలని ఆయన మండల ప్రజలను కోరారు.అనంతరం మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి..పొన్నూరి రామాంజనేయులు. మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం ఏర్పటానికి దారి తీసిన చారిత్రాత్మక సంఘటన అన్నిటిని కూడా వివరించారు. శ్రీ పొట్టి శ్రీరాములు. అమరత్వాన్ని గుర్తుంచుకోవాలని, తద్వారా స్ఫూర్తిని పొంది రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి నడుం బిగించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో. మండల ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు. బలసా సురేష్. ఉప కార్యదర్శి దివ్యనం గుప్తా. కోశాధికారి. మేడ అర్జున్. కమిటీ సభ్యులు. తాతా రామచంద్రరావు. బాపనపల్లి పవన్ కుమార్. తాతా సత్యనారాయణ. పచ్చిపులుసు కృష్ణ. కనుమర్లపూడి శ్రీనివాసరావు.తదితరులు పాల్గొన్నారు.



క్రైమ్ కౌంటర్ న్యూస్.... ప్రకాశం జిల్లా...యర్రగొండపాలెం నియోజకవర్గ నుండి ప్రకాశం జిల్లా వైయస్సార్ సీపీ పార్టీ కార్యాలయానికి ర్యాలీగా బయలు దేరిన యర్రగొండపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులువైయస్సార్ సీపీ పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సీఎం గౌరవ 'శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి' ఆదేశాల మేరకు కోటి సంతకాల నియోజకవర్గ కార్యక్రమంలో భాగంగా , యర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో ఎర్రగొండపాలెం శాసనసభ్యులు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జిల్లా వైసీపీ కార్యాలయం కు భారీ ఎత్తున బయలుదేరారు.. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల వైసీపీ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు..

# ధనుర్మాసారంభం పూజలు

క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు స్థానిక రెవెన్యూ కాలనీలో వేంచేసిఉన్న కోదండరామాలయం విగ్నేశ్వర, వైనతేయ సహిత మారుతి సన్నిధిలో వేంచేసి ఉన్న సీతా లక్ష్మణ, కోదండ రామాలయంలో 16 తేదీ నుంచి గురువారం వరకు ధనుర్మాస సందర్భముగా స్వాములకు అష్టోత్తర, శతనామావళి, కుంకుమార్చన పూజలు ఉదయం ఐదు గంటల నుండి ప్రారంభం అవునని, ఈ మాసాంతం వరకు స్వామి వారి పూజ కార్యక్రమంలలో పాల్గొను భక్తులు తమ గోత్రనామాలతో సంప్రదించాలని ఆలయ పూజారి గుంటూరు శ్రీనివాసమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.



# పొట్టి శ్రీరాములుకు నివాళ్ళు.. మంత్రి నారాయణ, తదితరులు



**నెల్లూరు కంచర మల్లికార్జున రావు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,** స్వర్గీయ పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి సందర్భంగా ఆయన నడయాడిన ప్రదేశంలో నివాళులర్పించడం గొప్ప విషయమని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డా.పొంగూరు నారాయణ అన్నారు. నెల్లూరులోని జువ్వలదిన్నె లో పొట్టి శ్రీరాములు విగ్రహానికి స్థానిక శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి, వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్లా అజీజ్ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తో కలిసి ఘన నివాళులర్పించారు.అనంతరం పొట్టి శ్రీరాములు స్మారక భవనంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జువ్వలదిన్నెను పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తో గతంలో చర్చించడం జరిగిందని నేడు క్షేత్రస్థాయిలో పరిశీలించి మరింత వివరంగా చర్చించడంజరుగుతుందన్నారు. విజయవాడలో పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలలో ముఖ్యమంత్రి తో కలిసి పాల్గొనవలసి ఉన్నదని ఆయన తెలిపారు. ఆయన నిరాహార దీక్ష చేసిన 58 రోజులు గుర్తుగా 58 అడుగుల విగ్రహాన్ని అమరావతిలోని సిఆర్డిఏ పరిధిలో ఏర్పాటు చేయుటకు 6.8 ఎకరాలు కేటాయించడం జరిగిందని పనులు పూర్తి కాను న్నాయని ఆయన తెలిపారు. భాషా ప్రయుక్త రాష్ట్రాలుగా ఏర్పడడానికి తొలి అడుగు వేసి భాషా ప్రయుక్త రాష్ట్రాల ఆధ్యుడు అయ్యారన్నారు. జువ్వలదిన్నెను ప్రముఖ పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.


వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు నివాళు లర్పించడం ఇది రెండోసారి జరిగిందని రెండవది జువ్వలదిన్నె జరగడం సంతోషదాయకమన్నారు. పొట్టి శ్రీరాములు త్యాగం తెలుగువారి ఆత్మగౌరవం కోసం జరిగిందన్నారు. ఇక్కడ ఉన్న విదేశాలలో ఉన్న తెలుగువారు తల ఎత్తుకునే విధంగా చేశారన్నారు. బడుగు, బలహీన వర్గాల వారి సమానత్వం కోసం పాటుపడ్డారన్నారు. గ్రామాల అభివృద్ధి ఆయన చిరకాల వాంఛ కోరిక అని తెలిపారు. పొట్టి శ్రీరాములు స్మారకార్థం అమరావతిలో 6.8 ఎకరాలలో 58 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారని దానికి స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైజ్ గా పేరు పెట్టనున్నట్లు ఆయన తెలిపారు.స్థానిక శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు మహోన్నతమైన వ్యక్తి అని అందరికీ ఆరాధ్యదాయకమని అన్నారు.58 రోజులపాటు ప్రత్యేక రాష్ట్రం కోసం నిరాహార దీక్ష చేసి ఆత్మార్పణము గావించుకున్నారని అన్నారు. ఆయన స్మరకార్థం అమరావతిలో 58 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మంత్రి పొంగూరు నారాయణ దిగ్గజమని నగరాల అభివృద్ధికి అవిరళ కృషి చేస్తున్నారన్నారు. జువ్వల దిన్నే లో రూ1. 90 లక్షలతో ఆరోగ్య కేంద్రం ఏర్పాటుతోపాటు గ్రామస్తులు కోరిక మేరకు అనువైన చోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏర్పాటు చేయుటకు అన్ని చర్యలను తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ అమరజీవి వర్ధంతి రోజున జువ్వలదిన్నెకి రావడం చాలా సంతోషాన్ని ఇచ్చింది అన్నారు. ఆయన పేరుతో ఆయన నడియాడిన ప్రదేశంలో లైబ్రరీ ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. ఆఫీసర్ల అభ్యున్నతికి అమరజీవి ప్రాణత్యాగం చేశారన్నారు. పబ్లిక్ సర్వీస్ లలో ఆఫీసర్లు అందరూ ప్రజల కోసం కోసం పనిచేయాల్సిన . అవసరం ఉందన్నారు జువ్వల దీన్నే సమగ్ర అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. పొట్టిశ్రీరాములు స్మారక భవనం నిర్వహిస్తున్న ప్రకాష్, నాగేశ్వరరావు మాట్లాడి పలు వివరాలు సబ దృష్టికి తీసుకొని వచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ అధికారి వంశీకృష్ణ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ అనంతరం కార్యక్రమం అనంతరం జువ్వలదిన్నె హార్బర్ ను రాష్ట్ర మున్సిపల్ శాఖ మాత్యులు మంత్రి పొంగూరు నారాయణ స్థానిక శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి బక్కుబడి చైర్మన్ అబ్దుల్ అజీజ్ , జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

# పొదుపు వారోత్సవాలు




**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా విద్యుత్ శాఖ కందుకూరు డివిజన్ లోని విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ పొదుపుగా వినియోగంచడం గురించి అవగాహన కల్పించడంలో భాగంగా కందుకూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ. వీరయ్య ఆధ్వర్యంలో ఈ ఈ కార్యాలయం నుంచి డివిజన్ సిబ్బందితో ర్యాలీ ఏర్పాటు చేసి టౌన్ లోని వివిధ ప్రాంతాలలో అవగాహన కల్పించారు. డివిజన్ లో పట్టణ, రూరల్ డి ఈ లు రాఘవేంద్ర, విజయ్ బాబు, ఏఈలు టి, మధుబాబు, నరసింహం, శ్రీనివాసరావు, ఇంజనీర్స్ అకౌంట్స్ విభాగము ఓ అండ్ ఎం సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి లోకేష్ ను కలిసిన ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి



**ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,**ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఢిల్లీ పర్యటనలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఇతర పార్లమెంట్ సభ్యులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది.. తడికమళ్ళ, షేక్ శంషుర్, పాలపర్తి





**పామూరు, డిసెంబర్ 15 , క్రైం కౌంటర్** అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది అని టిడిపి సీనియర్ నాయకులు తడికమల్ల సుబ్బారావు, పారిశ్రామికవేత్త షేక్ శంషురు, ఏఎంసి వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం తడికమల్ల సుబ్బారావు క్యాంపు కార్యాలయంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా వారు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు భాష మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం అవసరమని గుర్తించి ఆంధ్ర రాష్ట్ర కోసం అమరా నిరాహార దీక్ష చేసి అమరుడైన పొట్టి శ్రీరాములు త్యాగం ఎవరు మరువలేనిది అన్నారు, ఆయన త్యాగం ఫలితంగా దేశంలో అనేక రాష్ట్రాలు ఏర్పడ్డాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడిగుంపల నాయిబ్ రసూల్, బత్తుల సత్యనారాయణ, షేక్ షకీబ్, మీనిగ శ్రీను, మొగులూరు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న షేక్ షంషూర్



**పామూరు, డిసెంబర్ 15 , క్రైం కౌంటర్** సేవా తత్పురులు షేక్ షంషూర్ పేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకొన్నారు. సోమవారం పామూరు పట్టణంలోని కరెంట్ ఆఫీస్ కాలనీ లో నివాసముంటున్న షేక్ సద్దాం అనారోగ్య పరిస్థితులను తెలుసుకొని ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడం జరిగింది. బాధితునికి 5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పామూరు పట్టణ తెలుగు ఉపాధ్యక్షులు మెంటా నరసింహారావు, తడికమల్ల సుబ్బారావు, కోడిగుంపాల నాయబ్ రసూల్, బ్రూస్ లీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పొట్టి శ్రీరాములు, సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి వేడుకలు



**పామూరు, డిసెంబర్ 15, క్రైం కౌంటర్** అమరజీవి పొట్టి శ్రీరాములు మరియు భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభ బాయ్ పటేల్ ల వర్ధంతి వేడుకలు వీరభద్రాపురం ప్రభుత్వ పాఠశాల నందు ఘనంగా ప్రధానోపాధ్యాయులు బి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ ల జీవిత చరిత్రలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గంగాధర్ రెడ్డి, అనంత నాగలక్ష్మి, రామచంద్ర రెడ్డి,తోట. రమేష్, ప్రదీప్ కుమార్,ఖాదర్ బీ, మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ బిల్లులు తగ్గాయి.. ప్రభుత్వ సేవలూ మెరుగయ్యాయి!

**డిసెంబర్ 15 క్రైం కౌంటర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ బిల్లుల భారం తగ్గించటం, ప్రభుత్వ సేవలు వేగవంతం కావటాన్ని అభినందిస్తూ బాపట్ల జిల్లా అద్దంకిలో ప్రభుత్వ ఉద్యోగి అయిన శ్యామ్‌కుమార్ సోమవారం అధికారులను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా తమ ఇంటి కరెంటు బిల్లు నెలకు సరాసరిన రూ.2,200 నుంచి రూ.2,300 వచ్చేదని తెలిపారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ చార్జీల భారం తగ్గిందని, నెలకు రూ.500 వరకు ఆదా అయ్యిందని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ సేవలు మెరుగయ్యాయని, తన కుమారుడికి అవసరమైన సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేస్తే నాలుగు రోజుల్లోనే అందించారంటూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం తహసీల్దార్ శ్రీచరణ్, ఎంపీడీవో వరూధినిలను కలిసి పుష్పగుచ్ఛాలందించి అభినందనలు తెలిపారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతికి నివాళులు అర్పించిన గంగసాని హుస్సేన్ రెడ్డి



**పామూరు, డిసెంబర్ 15, క్రైం కౌంటర్** తెలుగు మాట్లాడే ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలనే ఆకాంక్షతో ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గా ఏర్పాటుకు తన ప్రాణాలు కోల్పోయిన (1952 అక్టోబర్ 19న మద్రాసులో దీక్ష ప్రారంభించి 58 రోజుల నిరాహార దీక్ష తర్వాత 1952 డిసెంబర్ 15న ఆయన మరణం తరువాత 1953 అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం గా ఏర్పాటు జరిగింది)అమరజీవి పొట్టి శ్రీరాములు గారి వర్ధంతి సందర్భంగా కనిగిరి వైసిపి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ సూచనలతో పామూరు మండలం వైసిపి అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి ఆధ్వర్యంలో పామూరు పార్టీ ఆఫీస్ నందు ఆయన చిత్ర పటానికి పూలమాల వారి స్మృతికి నివాళులు అర్పించిన వైసిపి. నాయకులు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు చప్పిడి సుబ్బయ్య ,ప్రకాశం జిల్లా టీచర్ల విభాగం అధ్యక్షుడు కల్లూరి రామిరెడ్డి ,కో ఆప్షన్ నాయాబ్ రసూల్ ,జొన్నలగడ్డ గోవిందయ్య, శ్రీ రామ్ శ్రీనివాసులు, షేక్ గయాజ్ ,పిన్నిక రత్తయ్య ,తుపాకుల ఆంజనేయులు, సూతినేని రమణయ్య ,షేక్ బారా షరీఫ్ ,తుమ్మ రవి ,కందుల సుబ్బారెడ్డి, పోలు మోహన్ రెడ్డి ,గాజులపల్లి బాబు,రేగలగడ్డ నాగరాజు, కోటపాటి రాము, మితెకెల బాల కృష్ణ, పాలేటి ప్రేమ్,చింతలపూడి మల్లిఖార్జున రెడ్డి, షేక్ ఆరిఫ్ ,మన్నం మాధవ, బొట్ల హజరత్ ,తుమ్మ పిచ్చి రెడ్డి ,తాతిరెడ్డి రాజు, సైకం సుబ్బారెడ్డి ,పాలకొండ హజరత్ రెడ్డి ,పుట్ట కొండయ్య,చింతలపూడి గురుస్వామి రెడ్డి,ఉడుముల లక్ష్మి రెడ్డి, శ్యామల నరసింహా రెడ్డి, కందుల నరసింహా రెడ్డి మరియు వైసిపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించారు.

# పదోన్నతి తీర్పు అమలు చేస్తాం!

**ప్రస్తుతం మంత్రివర్గ ఉపసంఘం చూస్తోంది**
**పరిష్కార మార్గాన్ని మంత్రులు పరిశీలిస్తున్నారు**
**4 వారాల టైమ్ ఇవ్వండి: హైకోర్టుకు ఏజీ వినతి**



**డిసెంబర్ 15 క్రైం కౌంటర్ న్యూస్ :** ఉద్యోగులకు పదోన్నతి కల్పించే విషయంపై 2018లో ఉమ్మడి హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేస్తామని, అయితే.. దీనికి మరో నాలుగువారాల గడువు ఇవ్వాలని అడ్వొకేట్ జనరల్(ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్ సోమవారం హైకోర్టుకు నివేదించారు. ఇది రెండు గ్రూపుల మధ్య వ్యహారమని, పరిష్కారాన్ని కనుగొనేందుకు ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘం(జీవోఎం) ఏర్పాటు చేసిందని, ఈ వ్యవహారం తుది దశలో ఉందని తెలిపారు. గతంలో కార్యదర్శులతో కూడిన కమిటీ ఇచ్చిన నివేదికలో పదోన్నతులు కల్పించేందుకు ఎన్ని సూపర్ న్యూమరరీ పోస్టులు సృష్టించాలనే విషయంపై సరైన లెక్క లేదని, ఆ అంశాన్ని తేల్చాల్సి ఉందన్నారు. ఈ వివరాలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఆర్. రఘునందనరావు, జస్టిస్ టీసీడీ శేఖర్‌లతో కూడిన ధర్మాసనం విచారణను జనవరి 20కి వాయిదా వేసింది.

తదుపరి విచారణకు సీఎస్, సాంఘిక సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి హాజరుకు మినహాయింపు ఇచ్చింది. పదోన్నతుల్లో తమకు అన్యాయం జరిగిందంటూ పలువురు ఉద్యోగులు 2016, 2017లో ఉమ్మడి హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై విచారణ జరిపిన కోర్టు పదోన్నతుల్లో అన్ని వర్గాల ఉద్యోగులకు తగినంత ప్రాతినిధ్యం ఉందా? లేదా? అనే విషయాన్ని కనీస అధ్యయనం చేయకుండా రిజర్వేషన్ కల్పించారని తప్పుబట్టింది. బాధిత ఉద్యోగుల వాదనలు విని రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కి అనుగుణంగా ప్రతి ఉద్యోగి పదోన్నతిని సమీక్షించాలని 2018, డిసెంబరు 11న తీర్పు ఇచ్చింది. ఈ ఉత్తర్వులు అమలుకాకపోవడంతో 'ది సెక్రెటేరియట్ బీసీ అండ్ ఓసీ ఎంప్లాయీస్' అసోసియేషన్, మరికొందరు ఉద్యోగులు హైకోర్టులో ధిక్కరణ పిటిషన్లు దాఖలు చేశారు. ఈ అప్పీళ్లు ఇటీవల విచారణకు రాగా పదోన్నతుల కల్పన విషయంలో జాప్యంపై వివరణ ఇచ్చేందుకు నేరుగా తమ ముందు హాజరుకావాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, సాంఘిక సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి ఎం.ఎం. నాయక్‌ను ఆదేశించింది. కోర్టు ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర సీఎస్, సాంఘిక సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి సోమవారం ధర్మాసనం ముందు హాజరయ్యారు. విచారణ ప్రారంభమైన వెంటనే ఏజీ స్పందిస్తూ.. ఉత్తర్వుల అమలుకు చివరి అవకాశంగా మరో 4 వారాల సమయం ఇవ్వాలని అభ్యర్థించారు. ఇది రెండు గ్రూపుల మధ్య వ్యవహారమన్నారు.

అలా అయితేనే గడువు

ఉద్యోగుల తరఫు న్యాయవాదులు స్పందిస్తూ... సచివాలయ ఉద్యోగుల పదోన్నతి విషయంలో మాత్రమే ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రాష్ట్రంలోని 33శాఖల్లో ఉన్న ఉద్యోగుల పదోన్నతులకు ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్టయితే ఏజీ కోరినట్లు 4 వారాల సమయం ఇస్తే అభ్యంతరం లేదన్నారు. తీర్పు అమలు చేయకుండా ప్రభుత్వం కమిటీలు వేసి కాలయాపన చేస్తోందన్నారు. ధర్మాసనం స్పందిస్తూ.. పదోన్నతుల కల్పన విషయంలో ఉత్తర్వులు ఇచ్చి ఏళ్లు గడిచిందని గుర్తు చేసింది. ఏజీ వాదనలను పరిగణనలోకి తీసుకుని విచారణను జనవరి 20కి వాయిదా వేస్తున్నట్లు తెలిపింది.



## అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది..

**షేక్ హాజీ గౌస్ (పామూరు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి)**

**పామూరు, డిసెంబర్ 15 , క్రైం కౌంటర్** అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది అని పామూరు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ గౌస్ అన్నారు. సోమవారం స్థానిక అమ్మవారి శాల వద్దగల పొట్టి శ్రీరాములు విగ్రహానికి వర్ధంతి సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు భాష మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం అవసరమని గుర్తించి ఆంధ్ర రాష్ట్ర కోసం అమరా నిరాహార దీక్ష చేసి అమరుడైన పొట్టి శ్రీరాములు త్యాగం ఎవరు మరువలేనిది అన్నారు, ఆయన త్యాగం ఫలితంగా దేశంలో అనేక రాష్ట్రాలు ఏర్పడ్డాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నోసెమ్ నాగేంద్ర చారి, మెంటా నరసింహారావు, కావేరి రసూల్, పందిటి హరీష్, మొబీనా మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

## వెలుగులోకి మావోయిస్ట్ డాక్యుమెంట్.. కీలక అంశాలు ఇవే..

**డిసెంబర్ 15 క్రైం కౌంటర్ న్యూస్ :** మావోయిస్ట్ పార్టీ పొలిట్ బ్యూరో, కేంద్ర కమిటీ డాక్యుమెంట్‌లోని కీలక అంశాలు విషయానికి వస్తే.. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన 'ఆపరేషన్ కగార్' అణిచివేత చర్యలను ఖండించాలి. ఈ ఆపరేషన్స్ వల్ల నిరపరాధులైన ఆదివాసీల జీవితాలకు ముప్పు వాటిల్లుతుంది. ఆయుధాలు వదిలి జనజీవన స్రవంతిలోకి వెళ్లేందుకు సిద్ధం.. కానీ ప్రభుత్వం సాయుధ కాల్పులు విరమణ ప్రకటించాలి. భద్రతా దళాల శిబిరాల ఏర్పాటు నిలిపివేయాలి. గడిచిన మూడేళ్లలో 683 మంది చనిపోయారు. అందులో 190 మంది మహిళలు ఉన్నారు. మావోయిస్టులు 669 ఆపరేషన్ నిర్వహించారు. ఇందులో 261 పోలీసులు మృతిచెందగా.. 516 మంది గాయపడ్డారు. 25కి పైగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాం. 2019 పార్టీ వారోత్సవంలో కీలక నిర్ణయం తీసుకుంది. మారుతున్న పరిస్థితులకు తగ్గట్టుగా పార్టీ క్యాడర్ ని బలపతం చేయాలని అనేక మార్పులు చేయాలని భావిస్తున్నట్లు డాక్యుమెంట్ లో పేర్కొన్నారు.



2021 నుంచి పార్టీ కీలక నేతలను కోల్పోయింది. వీరిలో నలుగురు కేంద్ర కమిటీ సభ్యులు లక్కు ,అంబీర్, సాకేత్ ,ఆనంద్ అనారోగ్యం కారణంగా చనిపోయారు. ఇది ఒక రకంగా పార్టీకి పెద్ద దెబ్బ. తర్వాత చాలా పోలీసుల ఎన్‌కౌంటర్ లో చనిపోగా.. మరికొంత మంది అరెస్టు అయ్యారు. ఈస్ట్ వైపు సెంట్రల్ రీజన్స్‌లో కమిటీల మధ్య సమన్వయం లేక పోవడంతో అనేకమందిని కోల్పోయి పార్టీ బలహీన పడింది. 2020 లో జరిగిన పొలిట్ బ్యూరోలో పలు విషయాలు చర్చించాము. ముఖ్యంగా మాస్ బేస్ ని ఆకర్షించేలా వర్గ పోరాటాన్ని తీవ్రతరం చేయాలి. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా దేశాన్ని మొత్తం 7 ఏరియాలలో విభజించాము. పార్టీలో కొంత కాలంగా సీక్రెట్స్ రివీల్ అవుతున్నాయి. వాటిని పరిగణలోకి తీసుకొని 2012 నుంచి 2013 వరకు ఎన్నో లోటుపాట్లను రెక్టిఫై చేసుకున్నాం. దేశవ్యాప్తంగా ప్రజలకు ఏ సమస్య ఉన్నా, మన సమస్యగా పోరాడాలి. పార్టీలో రిక్రూట్మెంట్ నిరంతరంగా కొనసాగాలి.. ప్రతి చర్యపై సోషల్ ఇన్వెస్టిగేషన్ జరగాల్సిందే. ఎప్పుడైనా మాస్ ఆర్గనైజేషన్‌లో పట్టు ఉన్నప్పుడే పార్టీ కోలుకోగలుగుతుంది. ఇప్పటికే చాలా నష్టపోయాం.. వీటి నుంచి ఎన్నో పాఠాలను చేర్చుకోవాల్సిన అవసరం ఉంది. పార్టీ కమిటీలలో మూడు జనరేషన్లో ఉండేలా చూసుకోవాలి. ఒక సీనియర్ సభ్యుడుతో పాటు, మిడిల్ ఏజ్ వ్యక్తితో పాటు యువకుడిని కమిటీలో పెట్టుకోవాలి. మారుతున్న పరిస్థితులను ఎప్పటికప్పుడు గ్రౌండ్ లెవెల్లో సర్వేలు నిర్వహించి ఎప్పటికప్పుడు ప్లేస్ లు మారుస్తూ ఉండాలి. మొత్తానికి 2024 లో మావోయిస్ట్ పార్టీ డాక్యుమెంట్లు భద్రతా దళాల ఒత్తిడిని అంగీకరిస్తూ.. ఓ వైపు శాంతి చర్చలకు సంకేతాలు ఇస్తూ.. మరోవైపు అంతర్గత పార్టీని బలోపతం చేసుకోవాలి, లొంగుబాట్లను వ్యతిరేకించాలని పిలుపునిచ్చినట్లు తెలుస్తుంది.

## మెనూ ప్రకారం ఆహారాన్ని అందించాలి..

## సబ్ కలెక్టర్ హిమావంశి




**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** పట్టణంలోని ఎస్సీ, బిసి బాలికల, బాలుర హాస్టల్ లను సబ్ కలెక్టర్ డి. హిమా వంశి సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన ఆహారంను అందించాలని చెప్పారు. విద్యార్థులు ప్రణాళికల ప్రకారం చదువుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు.ఆయన వెంట వార్డన్లు రమాదేవి, రమేష్, రత్నకర్ ఉన్నారు.

## పహల్గాం ఉగ్రదాడి ప్రధాని సూత్రధారి సాజిద్ జాట్.. ఎన్ఐఏ ఛార్జిషీట్..

**డిసెంబర్ 15 క్రైం కౌంటర్ న్యూస్ :** న్యూఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడి కేసులో దర్యాప్తు చేస్తున్న నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ సోమవారంనాడు జమ్మూలోని ప్రత్యేక కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేసింది. దాడి ప్రధాన సూత్రధారిగా పాకిస్థాన్ నుంచి ఉగ్రవాద కార్యకలాపాలు సాగిస్తున్న లష్కరే తొయిబా కమాండర్ జాజిద్ జాట్ ను పేర్కొంది. హహల్గాం దాడి కేసులో లష్కరే తొయిబా, దాని ఫ్రంట్ ఆర్గనైజేషన్ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' తో సహా ఏడుగురు నిందితులపై ఎన్ఐఏ ఛార్జిషీటు నమోదు చేసింది. హహల్గాం దాడిలో పాకిస్థాన్ కుట్ర, నిందితుల పాత్ర, వాటిని బలపరచే సాక్ష్యాలను ఛార్జిషీటులో ఎన్ఐఏ చేర్చింది. నిషేధిత ఎల్ఈటీ/టీఆర్ఎఫ్ సంస్థ ఈ కుట్రకు ప్రణాళిక రచించి దాన్ని అమలు చేసినట్టు తెలిపింది. మతం పేరు అడిగిమరీ పాక్ స్పాన్సర్డ్ ఉగ్రవాదులు ఈ దారుణానికి పాల్పడ్డారని, ఒక పౌరుడు సహా 25 మంది టూరిస్టులను పొట్టనపెట్టుకున్నారని పేర్కొంది. ఈ మేరకు 1,597 పేజీల ఛార్జిషీటును ప్రత్యేక కోర్టుకు ఎన్ఐఏ సమర్పించింది.


ఉగ్రదాడి అనంతరం జూలైలో చేపట్టిన ఆపరేషన్ మహదేవ్‌లో భారత బలగాలు మట్టుబెట్టిన ముగ్గురు పాక్ ఉగ్రవాదుల పేర్లను కూడా ఛార్జిషీటులో ఎన్ఐఏ చేర్చింది. ఈ ఉగ్రవాదులను ఫైసల్ జాట్ అలియాస్ సులేమాన్ షా, హబీబ్ తాహిర్ అలియాస్ జిబ్రాన్, హమ్జా అఫ్ఘానిగా పేర్కొంది. ఈ ముగ్గురితో పాటు సాజిద్ జాట్, ఎల్ఈటీ/టీఆర్ఎఫ్‌పై భారతీయ న్యాయసంహిత (బీఎన్ఎస్) 2023, ఆయుధాల చట్టం-1959, చట్టవిరుద్ధ కార్యాకలాపాల నిరోధక చట్టం-1967లోని వివిధ సెక్షన్ల కింద అభియోగాలను మోపింది. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించారనే కారణంగా జూన్ 22న అరెస్టు చేసిన మరో ఇద్దరు నిందితులు పర్వేజ్ అహ్మద్, బషీర్ అహ్మద్‌ల పేర్లను కూడా ఛార్జిషీటులో ఎన్ఐఏ చేర్చింది. ఇంటరాగేషన్‌లో ఈ ఇద్దరూ దాడిలో ప్రమేయమున్న మరో ముగ్గురు సాయుధ ఉగ్రవాదుల వివరాలను వెల్లడించారు. ఈ ముగ్గురూ ఎల్ఈటీ ఉగ్రవాద సంస్థకు అనుబంధంగా పనిచేసిన పాక్ ఉగ్రవాదులని అంగీకరించారు.




ఎవరీ సాజిద్ జాట్

పాక్‌కు చెందిన మోస్ట్ వాంటెండ్ టెర్రరిస్టు సాజిద్ జాట్. ఇతనిపై ఎన్ఐఏ రూ.10 లక్షల రివార్డు కూడా ప్రకటించింది. అతని అసలు పేరు హబీబుల్లా మాలిక్. పాకిస్థాన్ పంజాబ్ ప్రావిన్స్‌లోని కసూర్ జిల్లావాసి. సైఫుల్లా, నోమి, నూమన్, లంగ్డా, అలీ సాజిద్, ఉస్మాన్ హబీబ్, షాని అనే పేర్లు కూడా ఇతనికి ఉన్నాయి. టీఆర్ఎఫ్ టాప్ కమాండర్‌గా జమ్మూకశ్మీర్‌లో జరిగిన పలు ప్రధాన ఉగ్రదాడుల్లో ఇతని ప్రమేయం ఉంది. 2022 అక్టోబర్‌లో యూఏపీఏ కింద అధికారికంగా వాంటెడ్ టెర్రరిస్టుగా ప్రకటించారు. ఇస్లామాబాద్‌లో ఎల్ఈటీ ప్రధాన కార్యాలయం నుంచి ఇతను భారత్‌లో ఉగ్రవాదాన్ని నడిపించే నెట్‌వర్క్‌ను నిర్వహిస్తున్నాడని దర్యాప్తు సంస్థలు చెబుతున్నాయి. భారత ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించారంటూ సాజిత్ జాట్‌పై పలు ఛార్జిషీటు సైతం ఎన్ఐఏ నమోదు చేసింది. కశ్మీర్‌లో పాక్ ప్రేరేపిత టెర్రర్ నెట్‌వర్క్‌ను నడుపుతున్న అత్యత ప్రమాదకరమైన వ్యక్తుల్లో ఒకరిగా సాజిద్‌ను భద్రతా సంస్థలు చెబుతున్నాయి.

## పదో తరగతి ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలి.. జి సి డి ఓ శాంత కుమారి



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** పదవ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని జిసిడిఓ వై.శాత కుమారి అన్నారు. పట్టణం లోని కేజీబీఎస్ ను సోమవారంఆమె తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థినిలకు నాణ్యమైన ఆహారాన్ని దించాలన్నారు.ఆమె వెంట ప్రిన్సిపాల్ స్వాతి, ఉపాధ్యాయినీలు ఉన్నారు .

Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com